నేడు, రేపు పూసలబస్తీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

అబిడ్స్: మంగళ్‌హాట్ పూసల బస్తీలో ఈ నెల 16, 17 తేదీల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశామని నిర్వాహకులు ప్రముఖ వాస్తు శిల్పి, ఆర్కిటెక్ ఇంజినీర్ ఆవుల కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ ఆవుల అరుణ వెల్లడించారు. ఈ నెల 16న తెల్లవారుజామున 5 గంటలకు స్వామివారికి అభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు హవనం, సాయంత్రం 7 గంటలకు భజన కీర్తనలు, అర్ధరాత్రి 12 గంటలకు శ్రీకృష్ణ డోలాహారణం ఉంటుందన్నారు. అలాగే 17న ఉదయం 11 గంటలకు సత్యనారాయణ స్వామి వ్రతం, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నప్రసాదం, సాయంత్రం 5 గంటలకు బాలబాలికలకు శ్రీకృష్ణ, యశోద, గొల్లభామల వేషధారణ పోటీలు, సాయంత్రం 6 గంటలకు ఉట్ల కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

లంగర్‌హౌస్: గణేష్ మండపాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాములు అన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధ్యతల విషయమై నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ..ప్రతి మండపం వద్ద నిత్యం ఇద్దరు కాపలా ఉండేలా నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతించమన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు రాంబాబు, భాను ప్రకాష్, దీపిక, శ్రీనయ్యలు ఉన్నారు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం

గోల్కొండ: పేద, బడుగు వర్గాల వారు ఎక్కువగా నివసించే బస్తీల్లో తమ కార్యాకలాపాలను విస్తృతం చేస్తామని షకీనా ఫౌండేషన్ చైర్మన్ మహ్మద్ ఆసీఫ్ హుస్సేన్ సోహెల్ అన్నారు. శుక్రవారం షేక్‌పేట్ డివిజన్ సూర్యనగర్ కాలనీలో షకీనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు.

30న సమాజ సేవకులకు సన్మానం

గోల్కొండ: సమాజ సేవ చేసే వారికి ఈ నెల 30న సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని పీస్ ఫోర్స్ సొసైటీ తెలంగాణ చైర్మన్ మహ్మద్ నజీబ్ అన్నారు. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా శుక్రవారం టోలిచౌకీ అక్బర్‌బాగ్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ నుంచి వివిధ రంగాల్లో దశాబ్దానికి పైగా సమాజ సేవ చేస్తున్న వారిని గుర్తించి సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్‌చార్జి మహ్మద్ ఫహద్, సోహెల్, ఖాలేద్ తదితరులున్నారు.


సహకార రంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి

గన్‌ఫౌండ్రీ: సహకార రంగం బలోపేతానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మన్ ఎం.రవీందర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల పాలకవర్గం పదవి కాలాన్ని పొడిగించినందుకు కృతజ్ఞత తెలుపుతూ అబిడ్స్‌లోని సహకార కేంద్ర కార్యాలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘాల ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచి రాష్ట్ర పురోగాభివద్ధికి దోహదపడుతానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార కేంద్ర పాలకవర్గ సభ్యులు కొత్తకురుమ సత్తయ్య, కుంట రమేష్‌రెడ్డి, కుంబం శ్రీనివాస్‌రెడ్డి, భోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుడి ఆగమన్ ఊరేగింపు

చాంద్రాయణగుట్ట: లలితాబాగ్‌లోని మల్లికార్జుననగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 49వ గణేష్ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆపరేషన్ సింధూర్ థీమ్‌తో కూడిన గణనాథుడి ఆగమన్ ఊరేగింపు శుక్రవారం ఘనంగా కొనసాగింది. జల్‌పల్లి నుంచి బ్రహ్మోస్ మిస్సైల్స్, ఎస్–400 ఆర్మీ వెహికిల్స్, మూషికాలు థీమ్‌తో ఉన్న గణనాథుడిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ మునిగంటి సుశీల్ కుమార్ చారి, సలహాదారుడు మిద్దెల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి గుండు శ్రీకాంత్, వీరబోయిన శివ, వి.ప్రణీత్, డి.మనీష్, అరుణ్, నవీన్, సాయిరాజ్, కిరణ్ పాల్గొన్నారు.

అభినందనలు


డాక్టర్ సవితా దేవీని అభినందిస్తున్న గాదేపాగ జీవన్ జీ

చార్మినార్: పాతబస్తీకి చెందిన డాక్టర్ సవితా దేవీ ఉస్మానియా మెడికల్ కాలేజీ నుంచి మైక్రో బయాలజీలో గోల్డ్ మెడల్ సాధించడంపై బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాదేపాగ జీవన్ జీ అభినందనలు తెలిపారు. సవితా దేవీ ఇప్పటికే మెడిసిన్ (యూజీ) పూర్తి చేసి వైద్య వృత్తిని కొనసాగిస్తూనే పట్టుదలతో మైక్రో బయాలజీలో ఎండీ పూర్తి చేయడమే కాకుండా గోల్డ్ మెడల్ సాధించడంతో ఉన్నత విద్యాభ్యాసం చేసే దళిత విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి గోల్డ్ మెడల్ సాధించిన ఆమె రాబోయే రోజుల్లో పేద దళితులకు ఉచితంగా వైద్య సేవలను అందించాలని ఆయన కోరారు.


పురానాపూల్ చౌరస్తాలో రాజేందర్ పర్షద్ జైస్వాల్ తదితరులు


కోఠిలోని సెయింట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. సెక్రటరీ డాక్టర్ మహేంద్ర కుమార్ తదితరులు


అబిడ్స్ సెయింట్ జార్జెస్ గర్ల్స్ హైస్కూల్‌లో.. ప్రధానోపాధ్యాయురాలు రూత్ లాజవంతి


జీఎంఎస్ విద్యార్థిని సక్రితి


మంగళ్‌హాట్ శ్రీవైష్ణవి వనస్థలి స్కూల్‌లో.. కరస్పాండెంట్ అంకిరెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేష్


టోలిచౌకీలోని అనురాగ్ హ్యూమన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో..


జియాగూడ కాకతీయ స్కూల్‌లో ప్రిన్సిపాల్ వికాస్ చంద్ర తదితరులు



విద్యాశ్రీ స్కూల్‌లో జెండా ఎగురవేసిన డైరెక్టర్ శ్యామ్ వెరా, ప్రిన్సిపల్ సునిత శ్యామ్


వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నేత తిరుపతి శ్రీనివాసరావు

త్రివర్ణ శోభితం

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, బస్తీల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో అధికారులు, రాజకీయ నాయకులు, స్థానికులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు నివాళులర్పించారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


వేడుకల్లో మహ్మద్ సలావుద్దీన్ లోధి


గుడిమల్కాపూర్‌లో.. యోగరాజ్‌సింగ్


కమిషనర్ వెల్ఫేర్ కార్యాలయం ముందు..


సంతోష్‌నగర్‌లో.. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఆసిఫ్


వేడుకల్లో సెట్విన్‌లో చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి, ఎండీ వేణుగోపాల్ రావు


ధూల్‌పేట్‌లో.. ఎమ్మెల్యే రాజాసింగ్


ఆగాపురాలో.. మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్


నానల్‌నగర్‌లో..ఎమ్మెల్యే కౌసర్‌మొహియుద్దీన్


కార్వాన్‌లో..బీజేపీ కార్వాన్ ఇన్‌చార్జి అమర్‌సింగ్


ఇంద్రాణి మహా విద్యాలయ్‌లో.. కరస్పాండెంట్ మిథిలేష్‌కుమార్


డీఈఓ కార్యాలయంలో.. ఏడీ శ్రీనివాస్‌రెడ్డి, కేఆర్.రాజ్‌కుమార్


బేగంబజార్‌లో.. బజరంగ్ గోప్, నీలా పహిల్వాన్, పైడి సంతోష్ నాయుడు


వేడుకల్లో బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, వంశీ తదితరులు


మదీనా వద్ద మహ్మద్ ఇలియాస్ బుకారితో కలిసి జెండా ఎగుర వేస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ


గోషామహల్‌లో.. బీజేపీ నాయకుడు ఆల పురుషోత్తమ్‌రావు


తిరంగ ర్యాలీలో..హిందుస్థానీ బహు, ఆనంద్ కుమార్ గౌడ్, నిర్వాహకులు లడ్డూయాదవ్


రెయిన్‌బజార్‌లో.. గాజుల చంద్రశేఖర్, వెంకట పాపయ్య


చందూలాల్‌బేలాలో.. మధుసూదన్ యాదవ్, శంకర్‌యాదవ్


వేడుకల్లో పులిపాటి రాజేష్‌కుమార్


కోఠి వీహెచ్‌పీ కార్యాలయం ముందు..వీహెచ్‌పీ నాయకులు బాలస్వామి తదితరులు


వేడుకల్లో సింగరేణి ఈడీ కోల్ మూమెంట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న, ఎ.డి.ఎం.సుభాని


బెరూన్ గౌలిపురా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో..


కోఠి సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా జోనల్ కార్యాలయంలో..


యాకుత్‌పురాలో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, కార్పొరేటర్లు


చుడిబజార్‌లో..సత్య సుందర హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ ఠాకూర్ గోపాల్ సింగ్


పటేల్‌నగర్‌లో..మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర

ఆసిఫ్‌నగర్ కుమ్మరివాడిలో..

జంగమ్మెట్‌లో..పర్వతాల రాజేందర్

వేడుకల్లో మీరాలం ఏడీఈ వెంకటేశ్‌గౌడ్

ఉప్పుగూడ మహంకాళి ఆలయం వద్ద.. మధుసూదన్ గౌడ్ తదితరులు


గౌలిపురా మార్కెట్‌లో.. సామ సుందర్‌రెడ్డి, సీ.ఎం.ప్రవీణ్ రాజు

కంచన్‌బాగ్‌లోని కేంద్ర మంత్రిత్వ శాఖకు చెందిన మిధానిలో..

బాల్‌శెట్టికేత్‌లో.. జనరల్ మేనేజర్ జాన్ షరీఫ్ తదితరులు.

భారత నవయుగ సమాజం కమిటీ ఆధ్వర్యంలో..

కోఠి ఎస్‌బీఐలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీజీఎం రాధాకృష్ణ

వసతి గృహాల్లో ఆరోగ్యం, పరిశుభ్రతే లక్ష్యం


అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న షఫియుల్లా

నాంపల్లి: వసతి గృహాల్లో సమగ్ర ఆరోగ్యం, పరిశుభ్రతే తమ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి బి.షఫీయుల్లా తెలిపారు. నాంపల్లిలోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ సొసైటీ ప్రధాన కార్యాలయంలో సమగ్ర ఆరోగ్య పర్యవేక్షణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను షఫియుల్లా ప్రారంభించి ప్రసంగించారు. 205 పాఠశాలలు, నిర్వాహకులు, వైద్యులు, కౌన్సిలర్లు అందరికీ నిరంతర అనుసంధానం, కలిగిన ఆరోగ్య పర్యవేక్షణ మొబైల్ యాప్ కూడా ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం వైద్యులు, పారామెడికల్ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం, ప్రత్యేక అంబులెన్స్‌ను కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిద్ధంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఫహీం ఖురేషీ, ముజ్తబా హసన్ ఆస్కారి, డాక్టర్ ఎం.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో షియా ముస్లింల అర్బైన్ ర్యాలీ


మీర్ హైదర్ అలీ జాఫ్రీతో కలిసి ఆలంకు పూలు, దట్టీలు సమర్పిస్తున్న డీసీపీ స్నేహా మెహ్రా

చార్మినార్: మొహర్రం సంతాప దినాల్లో భాగంగా శుక్రవారం షియా ముస్లింలు పాతబస్తీ డబీర్‌పురాలో అర్బైన్ ర్యాలీ నిర్వహించారు. మర్కజీ అంజుమన్ మాతమి గ్రూహాన్ అక్బారీకి చెందిన మౌలానా సయ్యద్ వహీదుద్దీన్ హైదర్ జాఫ్రీ అధ్యక్షతన జరిగిన ఈ అర్బైన్ ర్యాలీ సందర్భంగా దక్షిణ మండలం డీసీపీ స్నేహా మెహ్రా డబీర్‌పురా దర్వాజ వద్ద మాతమి ప్రధాన కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ హైదర్ అలీ జాఫ్రీతో కలిసి ర్యాలీకి స్వాగతం పలికి ఆలంలకు పూలు, దట్టీలు సమర్పించారు. దారుషిఫాలోని బైతుల్ షరీఫ్ అషుర్‌ఖానా నుంచి బయలుదేరిన ఈ ర్యాలీ బాల్‌షెట్టి కేథ్, డబీర్‌పురా దర్వాజ, డబీర్‌పురా జబ్బార్ హోటల్, అలీ కేఫ్ ద్వారా బీబీకాఅలావాకు చేరుకుంది.

శుభాకాంక్షలు

చాంద్రాయణగుట్ట: జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సోలిపేట శ్రీనివాస్‌రెడ్డిని గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాశమోని శ్యాంరావు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం నల్లవాగు హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ బ్యాగరి సంఘం అధ్యక్షుడు పెరోజీ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి పెరోజీ వీరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.